# వల్లంపాటి కథలు



రానున్న శిశిరం జాలారి బాల వన బండి కదిలింది తెచ్చుకున్న ముప్పు మనసులోని మల్లెలు
దీపోపునర్జ్వలతి ప్రణయ సేతువు పరాజితుదడు అల్ప సంతోషులు మిధ్యాబింబం పరిష్కారం
గాయపడిన దేవత అన్యధాశరణం నాస్తి స్నేహం జీవన విపణి మిత్రత్రయం తీని రుణం
పరిధి సమాంతరాలు విముక్తి పిచ్చాసుపత్రి జీవిత వలయం బంధాలు అందని పళ్ళు
కళా రహస్యం బడబాశిఖ ప్రతిధ్వనులు ఎదురుచూడని క్షణం అనుబంధాలు ధర్మనిలయ
ఆగంతుక కోరిక తీరినోళ జానకి పెళ్ళి నేనింకా నిరుద్యోగినే

# వల్లంపాటి కథలు

వల్లంపాటి ప్రచురణలు
మదనపల్లి

**వల్లంపాటి కథలు :** *రచన :* వల్లంపాటి వెంకట సుబ్బయ్య. । ప్రథమ ముద్రణ *:* మార్చి, 2009 । ప్రతులు : 1000 । © వల్లంపాటి పద్మ
*అక్షర విన్యాసం :* కొండూరు జనార్దన రాజు, బల్లాని శివరాం, ఆర్. కె. గ్రాఫిక్స్, కడప. । ముద్రణ : సాయిబాండ్స్ ప్రింట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై
*కవర్ పేజీ ఫోటో :* జె. రఘునాథన్, బెంగళూరు.
*సంకలన కర్తలు :* డాక్టర్ కోటకొండ మనోహర్, ఆర్.ఎం. ఉమామహేశ్వరరావు, పలమనేరు బాలాజీ.

*ప్రతులకు :* వల్లంపాటి ప్రసాద్, rcpmaths@gmail.com, 3-55, టీచర్స్ కాలనీ, మదనపల్లి - 517 325. ఫోన్ : 08571-220139 సెల్ : 9703255889.

**వెల : రూ. 125/-**

# మా మాట

వల్లంపాటి వెంకటసుబ్బయ్య విమర్శకుడిగానే ఎక్కువ మందికి తెలుసు. 'కథాశిల్పం', 'నవలాశిల్పం', 'విమర్శాశిల్పం'... ఈ మూడు పుస్తకాలూ తెలుగు విమర్శా సాహిత్యంలో ప్రామాణిక రచనలు. విమర్శా రంగంలోకి అడుగుపెట్టక ముందే ఆయన కథలు రాశారు. నవలలు రాశారు. రాస్తూనే విస్తృతంగా చదువు కున్నారు. విమర్శకుడు ఎంత సునిశితంగా పరిశీలించాలో, ఎంత ఖచ్చితంగా మాట్లాడాలో నేర్చుకున్నారు. ఒకవైపు మదనపల్లి బిటి కాలేజిలో పాఠాలు చెబుతూనే మరోవైపు తెలుగు రచయితలకూ విమర్శ పాఠాలు చెప్పారు. ఇక ఇక్కడి నుంచీ ఆయన కథలు రాయడం తగ్గిపోయింది. మూడు నవలలతోనే ముగించేశారు. వల్లంపాటి వెంకటసుబ్బయ్య కథారచయితగా మొదలై నవలా కారుడిగా మారి, విమర్శకుడిగా తెలుగు సాహిత్యంలో స్థిరపడిన పరిణామ క్రమానికి ఆయన కథలూ, నవలలూ అద్దం పడతాయి. సంప్రదాయం నుంచి మార్క్సిస్టు ఆలోచనా ధోరణికి ఆయన మరలిన వైనాన్ని ఇవి వెల్లడిస్తాయి. వివిధ పత్రికల్లో దాదాపు 70 కథలు రాసిన వల్లంపాటి, ఎందుకోగానీ వాటిని పుస్తకంగా వేసుకోలేదు. ఇక ఆయన రాసిన నవలల్లో 'ఇంద్రధనుసు' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రచురితం అయింది. 'దూరతీరాలు' నేరుగా ప్రచురితం అయింది. 'మమతలు మంచుతెరలు' నవలను చిత్తూరు జిల్లా రచయితల సహకార ప్రచురణ సంఘం ప్రచురించింది. ఇవేవీ కూడా ప్రస్తుతం లభించడం లేదు. వల్లంపాటి వెంకటసుబ్బయ్య సమగ్ర సాహిత్యాన్ని ప్రచురించాలనే ప్రయత్నంలో భాగంగానే ఇప్పుడు 'వల్లంపాటి కథలు', 'వల్లంపాటి నవలలు' మీ ముందుకు తెస్తున్నాం. వల్లంపాటి రాసిన కథల్లో బహుశ సగం మాత్రమే మాకు లభించింది. దొరికిన వాటితోనే ప్రస్తుతానికి సరిపెట్టుకుని 'వల్లంపాటి కథలు' ప్రచురించాం. వల్లంపాటి మిగిలిన కథలేమైనా ఆయన మిత్రుల దగ్గరో, సాహిత్యాభి మానుల దగ్గరో ఉంటే మాకు పంపితే 'వల్లంపాటి కథలు' రెండో సంపుటి వెలువడుతుంది. వివిధ సందర్భాల్లో వివిధ పత్రికల్లో వల్లంపాటి వెంకట సుబ్బయ్య ఎన్నో వ్యాసాలు రాశారు. వాటి సేకరణ జరుగుతోంది. సేకరణ పూర్తయితే 'వల్లంపాటి వ్యాసాలు' ప్రచురితం అవుతుంది. ఇంకా ఉపన్యాసాల కోసం ఆయన రాసుకున్న నోట్స్, సాహితీ మిత్రులకు ఆయన రాసిన జాబులు, జాబుల్లో నడిపిన చర్చలు, వ్యక్త పరచిన అభిప్రాయాలు, ఇంగ్లీషులో రాసి ప్రచురితమైన వ్యాసాలు ఎన్నో ఉన్నాయి. వల్లంపాటి కుటుంబ సభ్యుల సహకారంతో వీటిని కూడా పుస్తకంగా తీసుకురావాలన్నది మా ఆలోచన. మా ప్రయత్నానికి అందరి సహకారం కోరుతున్నాం.

– వల్లంపాటి సాహితీ మిత్రులు

# కృతజ్ఞతలు

వల్లంపాటి వెంకటసుబ్బయ్య రచనలన్నింటినీ ప్రచురించాలనే ఆలోచనకు బలమిచ్చిన వాసిరెడ్డి నవీన్‌కీ –

కొన్ని కథలనూ, దూరతీరాలు నవలనూ మాకు అదించిన కథానిలయం కారా మాస్టారుకీ, కథారచయిత వివిన మూర్తికీ–

ఇంద్రధనుస్సు నవల సీరియల్‌గా వస్తున్నపుడు కత్తిరించి దాచుకుని మాకు ఇచ్చిన వల్లంపాటి సోదరుడు వల్లంపాటి రాధాకృష్ణ మూర్తికీ –

ఆఖరి రోజుల్లో వల్లంపాటికి అండగా నిలబడ్డ మనస్సు ఫౌండేషన్ ఎం.వి. రాయుడుకీ, వి. హర్షవర్దన్‌కీ –

ఈ పుస్తకాలు ఇలా రావడానికి కారకులైన తెలుగు సంస్కృతి, వికాస వేదిక వ్యవస్థాపకులు భూమన కరుణాకరరెడ్డి, సాకం నాగరాజ, శైలకుమార్‌లకీ, అక్కిరాజు భట్టిప్రోలుకీ –

అక్షరదోషాలు సరిదిద్దడంలో సహకరించిన రాగల చంద్రశేఖర్, సుంకోజి దేవేంద్రాచారిలకీ –

# కథల వరుస


| | | |
|---|---|---|
| 1. | రానున్న శిశిరం | 7-26 |
| | రానున్న శిశిరం కథా నేపథ్యం | 27-32 |
| 2. | జాలారి బాల | 33-38 |
| 3. | వాన | 39-48 |
| 4. | బండి కదిలింది | 49-60 |
| 5. | తెచ్చుకొన్న ముప్పు | 61-66 |
| 6. | మనసులోని మల్లెలు (రామనాథం ట్యూషన్లు) | 67-74 |
| 7. | దీపోపునర్జ్వలతి | 75-84 |
| 8. | ప్రణయ సేతువు | 85-90 |
| 9. | పరాజితుడు | 91-96 |
| 10. | అల్ప సంతోషులు | 97-102 |
| 11. | మిథ్యాబింబం | 103-114 |
| 12. | పరిష్కారం | 115-128 |
| 13. | గాయపడిన దేవత | 129-140 |
| 14. | అన్యధాశరణం నాస్తి | 141-150 |
| 15. | స్నేహం | 151-160 |
| 16. | జీవన విపణి | 161-174 |
| 17. | మిత్రత్రయం | 175-180 |
| 18. | నేనింకా నిరుద్యోగినే | 181-188 |
| 19. | పరిధి | 189-196 |
| 20. | సమాంతరాలు | 197-206 |
| 21. | విముక్తి | 207-212 |

22. పిచ్చాసుపత్రి 213-222
23. జీవిత వలయం 223-228
24. బంధాలు 229-240
25. అందని పళ్ళు 241-244
26. కళా రహస్యం 245-250
27. బడబాశిఖ 251-264
28. ప్రతిధ్వనులు 265-278
29. ఎదురుచూడని క్షణం 279-282
30. అనుబంధాలు 283-296
31. ధర్మనిలయం 297-302
32. ఆగంతుక 303-308
33. తీరని రుణం 309-316
34. కోరిక తీరిన వేళ 317-326
35. జానకి పెళ్ళి 327-366

# రానున్న శిశిరం

భక్తిరంజని వినాలని రేడియో పెట్టాను..... 1977వ సంవత్సరం.... గర్ గర్...... ఆగస్టు నెల..... పదిహేనవ తేదీ...... ఉదయం..... నిలయంలో సమయం సరిగ్గా ఆరు గంటలు.

ఈ రోజు స్వాతంత్ర్య దినం – సుకన్య పుట్టినరోజు –

స్వాతంత్ర్యం వచ్చి ముప్పై సంవత్సరాలు..... సుకన్య పుట్టి పాతిక సంవత్సరాలు...... అబ్బో ఎంతకాలం..... ఎంతదూరం!

జైల్లోవున్న రోజుల్లో ఒక్కొక్క క్షణం శవజాగరణం చేసిన రాత్రిలా గడిచేది.

ఇప్పుడు? సంవత్సరాలు క్షణాలుగా గడిచిపోతున్నాయి.....

సుజలాం సుఫలాం మలయజ శీతలాం!

వందేమాతరం.... భారతమాత సుజల, సుఫల!

వీధి కుళాయివద్ద అమ్మలక్కల పోరాటం అప్పుడే రాజకీయాల స్థాయిని అందుకుంది. మా వీధికది మలయమారుత రాగం. "సుజలాం....."

"ఏమండీ కాఫీ...."

సీత వైపు చూచాను. ఓర్పు రూపెత్తిన సీత! అమాయకత్వం, నిష్కాపట్యం తేమగల మనసు ముప్పేటగా అల్లుకున్న నా బ్రతుకు జడ సీత!

....తీసుకున్నాను. సీత చేసిన కాఫీ సీత మనస్సులా వుంది....

వీధంట ఒక గుంపు బిచ్చగాళ్ళు వెళ్తున్నారు. రాత్రి వూరిబయట – నాగరికులకు దూరంగా, నాగుపాములకు దగ్గరగా బ్రతికి, ఉదయాన్నే క్షేమంగా వూళ్ళోకొస్తున్నారు. చింపిరి తలలు, పుసికారుతున్న కళ్ళు, ఎముకల గూళ్ళలా వున్నారు – భావి భారత పౌరులు.... "సుఫలాం."

"ఈ రోజు ఏం చేయమంటారు?" ప్రశ్నించింది సీత.

"ఎందుకు?"

"అమ్మా పట్టెడన్నం పెట్టు తల్లీ!!" – చంకలో ఏణ్నర్ధం పిల్లాడితో – ఒక భారత మాత నిలబడి వుంది.

"వందేమాతరం, వందేమాతరం, వందేమాతరం."

సీత ఒక దోశడు బియ్యం వేసి వచ్చి, "చెప్పండి" అన్నది.

"ఏమీ వద్దు."

"ఇవాళ...."

"అందుకే వద్దంటున్నాను."

సీత కళ్ళలో ఆశ్చర్యం!....

"శ్రీశైల మల్లికార్జున విభో తవ సుప్రభాతం" రేడియోలో బృందగానం

క్షణం తటపటాయించి సీత వెళ్ళిపోయింది.

శ్రీశైల మల్లికార్జునుడు నిద్రలేవటమే లేదు.....

కానీ సుకన్య లేచింది....ఇంకా నిద్రవదలని కళ్ళతో, ఇంకా నిద్రలేవని మల్లికార్జునుడ్ని ఈర్ష్యతో చూస్తూ, మత్తుగా మేడ మెట్లు దిగుతోంది.

"అప్పుడే నిద్రలేచావా తల్లీ?"

"హౌఁఌ ణాణ్ణా. హిప్పుడే ళేచాఌ" సుకన్య గొంతులో ఆవులింతా, నిద్రా తలంబ్రాలు పోసుకున్నాయి.

పేపరు కుర్రాడు విసిరిన పేపరు ముంగిట తేమలో పడింది.

అందుకున్నాను......

"మీ కాలేజీలు ఎప్పుడు తెరుస్తారట?"

"స్ట్రయికు పూర్తి కావాలిగా."

"అదెప్పుడు పూర్తవుతుంది."

"ఏమో!"

"అసలీ వల్లకాటి స్ట్రయిక్ ఎందుకఘోరిస్తున్నారు?"

"చాలా డిమాండ్స్ వున్నాయి నాన్నా."

"అసలు మీరు చదువుకోవడానికి వెళ్తున్నారా – లేక....."

"నేను యిప్పుడు కూడా శ్రద్ధగానే చదవుకుంటున్నాను నాన్నా."

అకస్మాత్తుగా నాకు సుకన్య అమాయకంగా అబద్ధాలాడుతున్న పాపాయిలా కనిపించింది. నా కోపం మంచులా కరిగిపోయి –

"రాత్రి ఎందాకా చదివావమ్మా?" అబద్ధం నాకూతురు ఎలా – ఎంత అందంగా చెప్పగలదో చూద్దామని, సుకన్య ముఖంలోకి పరిశీలనగా చూస్తూ అడిగాను.

"ఒంటిగంటదాకా చదివాను నాన్నా. మీరేమో పది గంటలకే పడుకున్నారు. చదువుతున్న పుస్తకం పూర్తయేదాకా...."

సుకన్య మాటలు నాకు వినిపించటంలేదు. దాని ముఖంలోకి పరిశీలనగా చూస్తే నా మనస్సు హిరోషిమా అయిపోయింది.

".... పడుకోగూడదనుకున్నాను. పూర్తయేసరికి ఒంటిగంట దాటిపోయింది."

సుకన్య ముఖం సుకన్య ముఖంలా లేదు.... ఆ కళ్ళల్లో – యిద్దరు ముగ్గురు పిల్లల్ని తొలగించుకున్న తల్లిగాని తల్లి కళ్ళలోని ప్రౌఢత్వం – శాంతి లేని, తృప్తిలేని ప్రౌఢత్వం...

"...... యీసారి నాకు తప్పకుండా క్లాసు వస్తుంది నాన్నా."

"నోరుముయ్. వెళ్ళు!"

సుకన్య ఆశ్చర్యపోయి వెళ్ళిపోయిందనుకుంటాను. నా మనస్సు నా స్వాధీనంలోకి వచ్చేసరికి, సీత వంటింటి గుమ్మం ముందు నిలబడి వుంది.

"మరి కాస్త కాఫీ తాగుతారా?" చిరునవ్వుతో ప్రశ్నించింది.

సీత చిరునవ్వును తప్పించుకోవటానికి, పత్రిక చదవటం నటించసాగాను.

అద్భుత శృంగార వీర దృశ్య కావ్యం – "వయసు – మనసు".

అర్ధనగ్నంగా వున్న ఒక "అమ్మాయి" అసహ్యాకరమైన భంగిమలో ఆంధ్ర ప్రేక్షక మహాశయులకోసం నిలబడి వుంది. (బ్రహ్మాండం, వారేవా!).... వయస్సు సుమారు పాతిక... వంకీల జుట్టు. కోల ముఖం.... సుకన్య లాగే..... మొనకాస్త పైకి లేచిన ముక్కు! చూచేకొద్దీ అన్నీ... అన్నీ సుకన్య పోలికలే! అర్ధనగ్నంగా సుకన్య! ఆ అసహ్యాకరమైన భంగిమలో సుకన్య! ప్రతి రోడ్డు మలుపులో సుకన్య! ఛీ ఛీ!

భగవాన్ యీ దేశాన్ని రక్షించు – ముఖ్యంగా స్త్రీల నుండి, రాజకీయ నాయకుల నుండి, వ్యవస్థలు నిలిచినా, కూలినా వారిద్దరి పనే!

పత్రిక విసిరిపారేసి వీధిలోకొచ్చాను.

మేడలు, చెట్లు కూలిపోతున్నాయి. నా చుట్టూరా కూలి పోతున్నాయి. నామీద కూలిపోతున్నాయి.... మేడలు, చెట్లు, వ్యవస్థలు..... మళ్ళీ యింట్లోకెళ్ళాను....

సుకన్య పెరట్లోకిపోతూ నావైపు అదోరకంగా చూచింది.

ఏకాంతంలో రేగిన ఆలోచనల్లాంటి జుట్టు!

చెదిరిన ఆత్మవిశ్వాసంలాంటి బొట్టు!

ఎంత వింతగా వుంది సుకన్య?

"ఏమండీ స్నానం చేస్తారా?

"ఆc...."

"నీళ్ళు తోడాను, త్వరగా లేవండి."

.....స్నానం పూర్తి చేశాను...... పెరట్లో తాను నాటిన బాదం చెట్టు మొదట కూర్చుని సుకన్య పళ్ళు తోముకుంటూంది.... దాని ముఖం చూడాలంటే నాకు భయమేసింది.

బట్టలు వేసుకొని బయలుదేరాను.

"మరికాస్త కాఫీ తాగుతారా?" సీత చిరునవ్వుతో ప్రశ్నించింది.

"అక్కర్లేదు."

నా కాఠిన్యానికి నాకే ఆశ్చర్యమేసి – "తాగాలని లేదు" – అని సర్దుకుని బయలుదేరాను.

వీధులు దాదాపు నిర్మానుష్యంగా ఉన్నాయి. కొంతమంది కాలేజి విద్యార్థులు కాబోలు ఎన్.సి.సి. యూనిఫారాల్లో సిగరెట్టు తాగుతూ (యూనిఫారంలో వున్నప్పుడు సిగరెట్లు తాగవచ్చా?), ముందు నడుస్తున్న అమ్మాయిని గురించి వాగుతూ నడుస్తున్నారు.

"నిలువవే వాలు కనులదానా, వయారీ హంస నడకదానా...." ముందు నడుస్తున్న వాలు కనుల వయారి, తిరిగి చూచి, పెదవులు బిగబట్టి, నవ్వబోయి – మానేసింది.

యూనిఫారాలన్నీ ఒక్కసారిగా పులకించిపోయాయి.

"వీరగంధము తెచ్చినారము
వీరులెవరో తెల్పుడి..."

ముందు నడుస్తున్న ఇద్దరు వస్త్రధారిణులైన యువతులు పాడుతూంటే – దేశభక్తితో, త్యాగంతో మా హృదయాలెలా చెమర్చాయి!

నిలువవే వాలు కనులదానా......

"నమస్కారం సార్!"

"నమస్కారం"

"ఊరికా?"

"ఆఁ... అలా వూరికే...."

"ఇంద యింద తీసుకో

నన్నే సొంతం చేసుకో...."

ఎవరా పాడుతోంది? సుకన్యేనా? నడివీధిలో - అంత పెద్ద గొంతుకతో - సుకన్యా....' సుకన్యా.... అలాంటి పాటలు పాడద్దు. నువ్వు నా బిడ్డవి! నువ్వలాంటి పాటలు - నడివీధిలో, యింత పెద్ద గొంతుకతో పాడకూడదు. మీ అమ్మ విన్నదంటే గుండె పగిలి చచ్చిపోతుంది.... వద్దు....

"ఇంద యింద తీసుకో..."

"అబ్బబ్బబ్బ! ఈ మైకులతో నరకంగా వుంది."

నరకం - ఎలా వుంటుంది నరకం? నా బ్రతుకులా వుంటుందా?"

కొన్నాళ్ళ ముందు ఎవరో కవి (పిచ్చాడు) ప్రేయసిని నరకానికి ఆహ్వానిస్తూ-

"నరకం యిక ఎంతో కాలం వుండదుట - రా, పోదాం" అన్నాడు. ఈ సరికి నరకం వుండదు కాబోలు.

ఎందుకుండదూ - వుంటుంది. జగమే నరకం - బ్రతుకే నరకం.

ఎర్ర చందనంతో చేసిన తొండం లేని వినాయకుడిలా వున్న ఒక శెట్టిగారు అరుగుమీద కూచోని బ్రెడ్డు ముక్కల్ని వీధిలోకి విసిరేస్తున్నారు. వాటికోసం కాకులు గోలగోలగా పోట్లాడుకుంటున్నాయి. కొన్ని తెలివైన కాకులు ముక్క నేలపడక ముందే - రాజకీయ నాయకుడు పదవిని తన్నుకుపోయినట్టు - ఎగరేసుకు పోతున్నాయి.

"హరేరామ హరేరామ....

రామ రామ హరే హరే

హరే కృష్ణ హరే కృష్ణ

కృష్ణ కృష్ణ హరే హరే"

శెట్టిగారు "రామా కృష్ణా" అనుకుంటూ దానం చేస్తున్నారు.

రామా - కృష్ణా! రామకృష్ణ! ఆ వెధవ జ్ఞాపకం వస్తున్నాడు.

రామకృష్ణ - నా బిడ్డ - నా రక్తాన్ని పంచుకొని పుట్టిన వాడు - తన స్వార్థం కోసం తల్లిని, తండ్రిని, పుట్టిన దేశాన్ని వదిలేశాడు.

రామకృష్ణను నమ్ముకున్నాను. ఈ బ్రతుకు చాలించేటప్పుడు వాడి చేతి తులసి నీళ్ళు తాగుతూ, వాడి పేరు తలుచుకుంటూ చాలించాలనుకున్నాను. కానీ - వాడు నన్ను వదిలి వెళ్ళిపోయాడు....

"శంఖు మార్కు బనీనులనే వాడుడు – సుఖం, సంతోషం కోసం శంఖు మార్కు బనీనులు."

సుఖం, సంతోషం!

ఎవరికున్నాయి? ఎవరికైనా వున్నాయా? కొందరికుండవచ్చు.

చెరసాలలు, ఉరికొయ్యలు ఎవరిని రక్షిస్తున్నాయో – వారికి. నాకు లేవు!

సుకన్య కున్నాయా? ఏమో?

రామకృష్ణకున్నాయా?! నాకెందుకు?

"ప్రేక్షక మహాశయులకొక శుభవార్త – "జూలీ" – అపూర్వ హిందీ చిత్రం."

జూలీ!!!

రాక్షసి! పిశాచి!!

నా రామకృష్ణను గద్దలా తన్నుకుపోయింది.

బాగుంది, ఉపమానం చాలా బాగుంది.

గద్దలా తన్నుకుపోయి ఏం చేస్తోందో? పొడిచి పొడిచి తింటోందా? అయినా నాకెందుకూ? నన్ను మరచిపోయినవాణ్ణి నేనూ మరిచిపోవాలి. కానీ వీలుకావటం లేదే!

పుచ్చిపోయిన పంటి మీదికి నాలుక పోయినట్టు, నా మనస్సు వాడిమీదికే మళ్ళీ మళ్ళీ పోతోందే.

"మనసు గుర్రము రోరి మనిసీ
మనసు కళ్ళెము లాగు మనిసీ!""

పొగరుబోతు అధికారి కోపంలా వచ్చిన కారు పక్కనే ఆగింది.

"నమస్కారం.... గారూ", అన్నాడు విశ్వనాధరెడ్డి.

"నమస్కారం" అన్నాను.

ఒకనాడు నన్ను ఖద్దరు బిచ్చగాడన్న విశ్వనాధరెడ్డికి ఆనాడు ఒక యిల్లు, ఒకే యిల్లాలు వుండేవారు, తర్వాత అతనికి అన్నిటి సంఖ్యా పెరిగింది.

రాజులెందరు మారినా రాణిని మాత్రం నేనే అన్నదట ఒకానొక రాణి. అలాంటివాడు విశ్వనాధరెడ్డి.

"పోలీస్ గ్రౌండ్సులో మీటింగు వుంది" అన్నాడు విశ్వనాధరెడ్డి స్టీరింగ్ నుద్దేశించి. ఎదురుగా వస్తున్న సినిమా బండి అరుపులో విశ్వనాధరెడ్డి స్వగతం కలిసిపోయింది.

"జూలీ" – నేడే చూడండి.

"ఎందాకా వెళ్తున్నారు?"

"ఊరికే అలా...."

"మీటింగ్‌కి రాగూడదూ?"

రెండేళ్ళ క్రితం కూడా ఇలాగే తాను మాట్లాడబోతున్న స్వాతంత్ర్య దినోత్సవ సభకు తన కారులో తీసుకెళ్ళాడు విశ్వనాథరెడ్డి, ఈ ఏడు మళ్ళీ..... లేదంటే అతని పార్టీ మాత్రం మారింది.

"రావచ్చు. క్రిందటేడుకూడా రాలేదు."

"ఎందుకూ?"

"స్వాతంత్ర్యమే లేకుండా దానికి ఉత్సవమెందుకనీ...."

విశ్వనాథరెడ్డి గట్టిగా నవ్వి. "కరెక్ట్" అన్నాడు.

"ఎక్కండి.... డ్రాప్ చేస్తాను."

నవ్వొచ్చింది. నువ్వుకూడా డ్రాప్ చేస్తావా? స్వాతంత్ర్యం రాగానే నాతోటివారు నన్ను డ్రాప్ చేసి పదవులెక్కారు. నేను ఎన్నో ఆశలు పెట్టుకున్న కొడుకు ఒక్క ఆడదాని కోసం నన్ను డ్రాప్ చేసి పారేశాడు.

కారు కదిలింది –

"జూలీ.... జూలీ... జూలీ...."

ఎటువంటి త్యాగాలకైనా స్వాతంత్ర్యదిన కానుక చీరలు దోమతెరలు రాస్కెల్ చస్తావురా ధూ ఆప్టికల్స్ అనాబ్ షాహీ (మనం కొనలేం) భోజనం తయారు (ఇంత ఉదయాన్నే!) గోల్కొండా బ్రాందీనే బాబోయ్ కారు పడిపోతుందేమో.... అబ్బ!

"దిగండి"

"......"

"నమస్కారం."

"నమస్కారం."

.... స్వాతంత్ర్య దినోత్సవం ఇష్టంలేని కొడుకు తండ్రికి పెడుతున్న శ్రాద్ధంలా, నమ్మకం లేని అధికారి చేతిలో ప్రణాళికలా వుంది....

..... పురంబునందలి అనధికారులు శ్వేతమకుట ధారులయ్యును, అధికారులు పాలిస్టర్ కవచధారులయ్యును ఆసీనులై యుండిరి. మండల భూరాజ స్వగ్రాహక దొరవారు యీ 'నౌకరు శాహీ' రాజ్యమును మధ్యనున్న యున్నతాసనముపై కూర్చుని వీక్షించుచుండిరి. ఇరువంకల కరండవాహికలవలె నిరువురు రక్షక భటులు....

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=221**